www.prajavinikidi.com
RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి
8978701613,70306545

సంపుటి - 2 సంచిక -192 సోమవారం 23 సెప్టెంబర్ 2024 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు -6 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts



## కుటుంబానికో డిజిటల్ కార్డు

దాని ద్వారానే రేషన్, ఆరోగ్యశ్రీ , కళ్యాణలక్ష్మి వంటి సంక్షేమ పథకాలు

- ప్రతి ఒక్కరికీ హెల్త్ ప్రొఫైల్ డిజిటల్ కార్డు
- సీఎల్పీ సమావేశంలో సీఎం రేవంత్ వెల్లడి
- ఎమ్మెల్యేలు అవినీతికి దూరంగా ఉండాలి
- గత ప్రభుత్వంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు డబ్బులు తీసుకున్నందునే ఓడిపోయారు
- కష్టపడి పనిచేసిన వారికి తప్పక అవకాశాలు

ప్రజావినికిడి,(హైదరాబాద్):

రాష్ట్రంలో త్వరలో ఫ్యామిలీ డిజిటల్ కార్డును తీసుకురాబోతున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. ప్రతి కుటుంబానికీ ఈ కార్డును ఇస్తామని, దీని ద్వారానే రేషన్, ఆరోగ్యశ్రీ, కల్యాణలక్ష్మి వంటి

-మిగతా 2 లో



## ఇండో-పసిఫిక్ ప్రాంతానికి నాలుగు కోట్ల వ్యాక్సిన్లు

- ఇవి కోట్లాది మంది ప్రజల జీవితాల్లో ఆశాకిరణం
- యూఎస్‌లో క్యాన్సర్ మూన్‌షాట్ కార్యక్రమంలో ప్రధాని మోడీ

న్యూఢిల్లీ

క్వాడ్ సమ్మిట్‌లో పాల్గొనటం కోసం అమెరికాలో మూడు రోజుల అధికారిక పర్యటన చేస్తున్న ప్రధాని మోడీ క్యాన్సర్‌పై పోరాటంలో భాగంగా ఇండో-పసిఫిక్ ప్రాంతానికి నాలుగు కోట్ల (40 మిలియన్లు) వ్యాక్సిన్ డోస్‌లను అందించటానికి హామీ ఇచ్చారు. డెలావేర్‌లోని విల్మింగ్టన్‌లో ఏర్పాటు చేసిన

-మిగతా 2 లో



## చిరంజీవికి అరుదైన గౌరవం

- గిన్నిస్ బుక్ వరల్డ్ రికార్డ్స్‌లో చోటు దక్కించుకున్నా చిరంజీవి
- 56 చిత్రాలు.. 537 పాటలు.. 24 వేల స్టెప్పులతో ఈ రికార్డు దక్కింది

హైదరాబాద్,

నాలుగు దశాబ్దాలకుపైగా సినీ ప్రస్థానంలో కోట్లాది అభిమానులను సొంతం చేసుకున్న ప్రముఖ కథానాయకుడు మెగాస్టార్ చిరంజీవి.. సినీ పరిశ్రమకు చేసిన సేవలకు విశిష్ట గౌరవం లభించింది. ఆయన గిన్నిస్ బుక్ వరల్డ్ రికార్డ్స్‌లో చోటు దక్కించుకున్నారు. 156 చిత్రాలు.. 537 పాటలు.. 24 వేల స్టెప్పులతో అలరించినందుకు ఆయనకు ఈ

-మిగతా 2 లో



## త్వరలోనే బీఆర్ఎస్ దుకాణం బంద్

- ఆ పార్టీ రోజురోజుకూ చచ్చిపోతోంది
- 8,888 కోట్లపై కేటీఆర్ ఆరోపణలు అబద్ధం
- వారి హయాంలో రూ.7 లక్షల కోట్ల అప్పులు
- దాంట్లో రూ.2 లక్షల కోట్లు వారే దోచుకున్నరు
- మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి విమర్శలు

ప్రజావినికిడి,(హైదరాబాద్):

బీఆర్ఎస్ పార్టీ దుకాణం త్వరలోనే బంద్ అవుతుందని రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. ఆ పార్టీ రోజురోజుకూ చచ్చిపోతోందని చెప్పారు. శాసనసభలో ప్రతిపక్ష నాయకుడు ఎవరో

-మిగతా 2 లో

## బోనస్ కాదు....బోగస్

సింగరేణి కార్మికులకు కాంగ్రెస్ దగా

- టెండర్ల అక్రమాలపై విచారణకు సిద్ధం
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



ప్రజావినికిడి,(హైదరాబాద్):

సింగరేణి కార్మికులను రాష్ట్ర ప్రభుత్వం దగా చేసిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. ఆదివారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ బోనస్ విషయంలో అంకెల గారడీ చేసి కార్మికులను మోసం చేశారని విమర్శించారు. డిప్యూటీ సీఎం భట్టి, సీఎం రేవంత్ చెప్పిన మాటలకు పొంతన లేకుండా ఉందని అన్నారు. "1999 నుంచి 2004 వరకు టీడీపీ, 2004 నుంచి 2014 వరకు పదేండ్ల పాటు కాంగ్రెస్ రాష్ట్రంలో అధికారంలో ఉంది. పదేండ్ల కాంగ్రెస్ పాలనలో సింగరేణి కార్మికులకు 11 నుంచి 20 శాతం వరకు

-మిగతా 2 లో



## నేడు బంగాళాఖాతంలో అల్పపీడనం

- మరో 4 రోజుల పాటు మోస్తరు నుంచి భారీ వర్షాలు

హైదరాబాద్,

రాష్ట్రవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో ఆదివారం తేలికపాటి నుంచి భారీ వర్షాలు కురిశాయి. ఈ క్రమంలో వాతావరణ శాఖ కీలక ప్రకటన చేసింది.. సోమవారం వాయవ్య, పరిసర పశ్చిమ -మధ్య బంగాళాఖాతంలో అల్ప పీడనం ఏర్పడే అవకాశం ఉందని తెలిపింది. దీని ప్రభావంతో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేరొంది. వచ్చే మూడు, నాలుగు రోజుల పాటు తెలుగు రాష్ట్రాల్లో ఉరుములు, మెరుపులతో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేరొంది



- 2 వారాల అనంతరం తిరిగి రంగంలోకి హైడ్రా
- కిష్టారెడ్డిపేటలో 3 బహుళ అంతస్తుల భవనాలు
- ప్రభుత్వ భూమిలోని నిర్మాణాలపై చర్యలు
- కూకట్‌పల్లి నల్లచెరువులో 16 షెడ్ల తొలగింపు
- అధికారులతో బాధితుల వాగ్వాదం.. తీవ్ర ఆవేదన
- నోటీసులు ఇచ్చాకే కూల్చివేస్తున్నాం: రంగనాథ్

అమీన్‌పూర్‌లోని పటేల్‌గూడలో కూల్చివేత

## హైడ్రా యాక్షన్



ప్రజావినికిడి,(హైదరాబాద్):

గణేశ్ నవరాత్రి ఉత్సవాల నేపథ్యంలో రెండు వారాలపాటు కూల్చివేతలకు తాత్కాలిక విరామం ప్రకటించిన హైడ్రా.. తిరిగి తన పనిని మొదలుపెట్టింది. చెరువులు, ప్రభుత్వ స్థలాల్లోని అక్రమ నిర్మాణాలపై మరోసారి కొరడా ఝుళిపించింది. ఏకకాలంలో కూకట్‌పల్లిలో, అమీన్‌పూర్

-మిగతా 2 లో



## నాపై అవినీతిపరుడిగా ముద్రవేసే కుట్ర

- దీని వెనుక మోడీ హస్తం : అరవింద్ కేజ్రీవాల్

న్యూఢిల్లీ

తనను అవినీతిపరుడిగా నిరూపించేందుకు ప్రధాని మోడీ కుట్ర పన్నారని ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) అధినేత, ఢిల్లీ మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ ఆరోపించారు. తనపై గెలవాలంటే తన నిజాయితీపై దాడి చేయాలని మోడీ భావించారంటూ మండిపడ్డారు. ఆదివారం ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద

-మిగతా 2 లో

# కుటుంబానికో డిజిటల్ కార్డు

(మొదటి తరువాయి)

సంక్షేమ పథకాల లబ్ధిని ఆయా కుటుంబాలకు అందజేస్తామని పేర్కొన్నారు. దీంతోపాటు రాష్ట్రంలోని ప్రతి ఒక్కరికీ హెల్త్ ప్రొఫైల్ డిజిటల్ కార్డును ఇస్తామని చెప్పారు. ఇక అధికార పార్టీ శాసనసభ్యులుగా బాధ్యతతో మెలగాలని, అవినీతికి దూరంగా ఉండాలని సూచించారు. గత ప్రభుత్వ హయాంలో ఉద్యోగుల బదిలీలు, ఇతర విషయాల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు డబ్బులు తీసుకోవడంతో వారిని ప్రజలు ఓడించారని తెలిపారు.

ఈ విషయంలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. ఎమ్మెల్యేలు సచివాలయానికి గుంపులు గుంపులుగా రావద్దని, క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండి పని చేయాలని సూచించారు. అప్పుడే వారు మరోసారి గెలిపిస్తారన్నారు. ఆదివారం టీపీసీసీ నూతన అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్‌ను సన్మానించేందుకు కాంగ్రెస్ శాసనసభాపక్షం సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన ఓ హోటల్‌లో సమావేశమయింది. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దీపా దాస్‌మున్షీ, ఇన్‌చార్జి కార్యదర్శులు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు. తొలుత కొత్తగా టీపీసీసీ చీఫ్ మహేషకుమార్‌గౌడ్‌ను సీఎల్పీ సన్మానించింది. ఆ తర్వాత ఆయనను నియమించిన ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్‌గాంధీకి ధన్యవాదాలు తెలుపుతూ ఏకగ్రీవంగా తీర్మానాన్ని ఆమోదించింది.

**సమన్వయంతో ముందుకుసాగాలి..**

టీపీసీసీ చీఫ్‌కు సన్మానం అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్రమోదీని ఓడించాల్సిన చారిత్రక అవసరం ఉన్న సమయంలో టీపీసీసీ అధ్యక్షుడిగా మహేశ్‌గౌడ్ బాధ్యతలు చేపట్టారన్నారు. పార్టీ, ప్రభుత్వం సమన్వయంతో ముందుకెళ్లాలని, ప్రభుత్వ కార్యక్రమాలను పార్టీ నాయకత్వం ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. పార్టీ అనుబంధ విభాగాల్లో పనిచేసిన 36 మందికి నామినేటెడ్ పోస్టులు ఇచ్చామని, పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు పని చేసినందునే వారికి పదవులు ఇచ్చామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసిన వారికి కచ్చితంగా అవకాశాలు వస్తాయన్నారు. డీసీసీ అధ్యక్ష పదవులను కూడా ప్రజల్లో ఉన్న నాయకులకే ఇవ్వాలని టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్‌కు సూచించారు. అధికారం కోల్పోయిన ప్రతిపక్షం.. అసహనంతో ప్రభుత్వంపై తప్పుడు ప్రచారాలకు పాల్పడుతోందని సీఎం అన్నారు. పార్టీ నేతలు వాటిని తిప్పికొట్టాలన్నారు. ఇన్‌చార్జి మంత్రులు వారానికి రెండుసార్లు జిల్లాల్లో పర్యటించాలని సూచించారు. బీసీ కులగణన చేయాలన్నది రాహుల్‌గాంధీ బలమైన ఆలోచన అని, ఆయన ఆలోచన మేరకు బీసీ కమిషన్ చైర్మన్, సభ్యులను నియమించామని తెలిపారు. బీసీలకు రిజర్వేషన్లు ఇవ్వాలంటే కచ్చితంగా జనాభాను లెక్కించాల్సిందేనన్నారు. ఎస్సీ వర్గీకరణ అమలుపై ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నాయకత్వంలో మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేశామని, ఈ కమిటీ సుప్రీంకోర్టు తీర్పును పూర్తిగా అధ్యయనం చేసి ప్రభుత్వానికి నివేదిక ఇస్తుందని చెప్పారు.

# ఇండో-పసిఫిక్ ప్రాంతానికి నాలుగు కోట్ల వ్యాక్సిన్లు

(మొదటి తరువాయి)

క్యాన్సర్ మూన్‌షాట్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మోడీ ఈ హామీనిచ్చారు. అలాగే, క్యాన్సర్‌తో పోరాటంలో భాగంగా రేడియో థెరపీ చికిత్స, కెపాసిటీ బిల్డింగ్ వంటి సాయానికి మోడీ కట్టుబడ్డారు. ఈ 40 మిలియన్ల వ్యాక్సిన్ డోస్‌లు కోట్లాది మంది ప్రజల జీవితాల్లో ఒక ఆశాకిరణంగా మారుతుందని సమావేశంలో ప్రధాని అన్నారు. ఈ వ్యాధిపై పోరాడటానికి భారత్‌లో అనేక ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆయన తెలిపారు. ఇందులో ప్రతి ఒక్కరికీ మందులు తక్కువ ధరలో అందేలా చేసే ప్రపంచంలోనే అతిపెద్ద ఆరోగ్య బీమా పథకం ఉన్నదని చెప్పారు. "క్యాన్సర్ కేర్‌లో పని చేసే నిపుణులు భారత్ నుంచి ఈ సమావేశంలో పాల్గొన్నారు. వన్ ఎర్త్-వన్ హెల్త్ అనేది భారత విజన్. కాబట్టి, మూన్‌షాట్ చొరవ కింద నేను 7.5 మిలియన్ డాలర్ల విలువ (రూ.62.61 కోట్లకు పైగా) చేసే నమూనా కిట్స్, డిటెక్షన్ కిట్స్, వ్యాక్సిన్లకు నేను మద్దతు పలుకుతున్నాను" అని మోడీ అన్నారు. వ్యాధితో పోరాడటం కోసం భారత్ తన స్వంత వ్యాక్సిన్‌ను వృద్ధి చేసినట్టు ప్రధాని తెలిపారు. అలాగే, క్యాన్సర్ చికిత్సలో కృత్రిమ మేథ(ఏఐ)ను ప్రోత్సహిస్తున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినందుకు అమెరికా అధ్యక్షుడు బిడెన్‌కు మోడీ కృతజ్ఞతలు తెలిపారు. ఇది సరసమైన, అందుబాటులో ఉండే, నాణ్యమైన ఆరోగ్య సంరక్షణను అందించాలనే మన భాగస్వామ్య లక్ష్యాన్ని ప్రతిబింబిస్తుందని అన్నారు. కోవిడ్ మహమ్మారి సమయంలో ఇండో-పరిఫిక్‌కు మనం క్వాడ్ వ్యాక్సిన్‌ను తీసుకెళ్లామనీ, దానికి తాను సంతోషిస్తున్నట్టు మోడీ చెప్పారు. గర్భాశయ క్యాన్సర్(సర్వైకల్ క్యాన్సర్) వంటి సవాళ్లను సంయుక్తంగా ఎదుర్కోవటానికి క్వాడ్‌లో మేం నిర్ణయించామన్నారు. క్యాన్సర్ కేర్ విషయంలో అన్ని దేశాల మద్దతు తప్పనిసరి అని ప్రధాని తెలిపారు. రోగులు, వైద్యులు, పరిశోధకులను ఏకం చేయటం ద్వారా క్యాన్సర్ పరిశోధనను వేగవంతం చేయటం కోసం మూన్‌షాట్ క్యాన్సర్ కార్యక్రమాన్ని తొలుత 2016లో నిర్వహించారు. ఆ తర్వాత 2022లో యూఎస్ అధ్యక్షుడు బిడెన్ ఈ ప్రయత్నాలను పునరుద్ధరించాడు. ఈ కార్యక్రమం ఇప్పటి వరకు ఐదు వేర్వేరు దేశాలకు 95 కార్యక్రమాలను, విధానాలను, వనరులను అందించింది. "ఇండో-పసిఫిక్‌లో సర్వైకల్ క్యాన్సర్ కారణంగా ప్రతి ఏడాదీ 1.50 లక్షల మంది మహిళలు చనిపోతున్నారు. మనం దానిని అలా జరగనివ్వద్దు. మనం నలుగురం (క్వాడ్ కూటమిలోని నాలుగు దేశాలు) గర్వించే ప్రజాస్వామ్య దేశాలం. మన ప్రజలకు మంచి, మరింత ఆశను అందించటం కోసం మనం కలిసి నడుస్తున్నాం. హెచ్‌పీవీ స్క్రీనింగ్, చికిత్సలకు 150 మిలియన్ డాలర్లకు పైగా (రూ.1253 కోట్లకు పైగా) ఖర్చు చేసేందుకు నాలుగుదేశాలు, ఈ కార్యక్రమానికి వచ్చిన నేతలు, అనేక సంస్థలు ముందుకు రావటం పట్ల నేను గర్వంగా భావిస్తున్నాను. వచ్చే ఏడాది నుంచి యూఎస్ నేవీ నుంచి వైద్యులు, నర్సులు ఇండో-పసిఫిక్ ప్రాంతంలో ఉండే వారి సహచరులకు సర్వైకల్ క్యాన్సర్ స్క్రీనింగ్, వ్యాక్సినేషన్ నిర్వహణలో శిక్షణనిస్తారు" అని బిడెన్ తెలిపారు. క్వాడ్ సమ్మిట్ తర్వాత జరిగిన ఈ కార్యక్రమానికి అందరు ప్రపంచనేతలు హాజరయ్యారు.

# త్వరలోనే బీఆర్ఎస్ దుకాణం బంద్

(మొదటి తరువాయి)

కూడా తెలియదని ఎద్దేవా చేశారు. సీఎంపై కేటీఆర్ ఇచ్చిమొచ్చినట్లు మాట్లాడుతూ, రూ.8,888 కోట్లు దుర్వినియోగమయ్యాయని నిరాధార ఆరోపణలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఆదివారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరులో జరిగిన నూతన వ్యవసాయ కమిటీ ప్రమాణ స్వీకార సభలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి వెంకటరెడ్డి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి వెంకటరెడ్డి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్యేలు, మునిసిపల్ చైర్మన్లు పోతున్నారని, ఆ బాధలోనే లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని ఆరోపించారు. త్వరలోనే బీఆర్ఎస్ పార్టీ దుకాణం బంద్ కానుందన్నారు. తెలంగాణ ప్రజలను మోసం చేసింది మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావులేనని ఆరోపించారు. రూ.7 లక్షల కోట్ల అప్పులు చేసిన ఘనత ఆ పార్టీదేనన్నారు. కేటీఆర్ పచ్చి అబద్ధాలు చెబుతున్నారని, ప్రజాదరణ పొందుతున్న కాంగ్రెస్ పార్టీపై అభాండాలు వేస్తున్నారని ధ్వజమెత్తారు. పదేళు మునిసిపల్ శాఖ మంత్రిగా పని చేసిన కేటీఆర్ అసత్య ఆరోపణలు చేయడం తగదన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 నెలలు అవుతోందని, 3 నెలలు ఎన్నికల కోడ్‌లోనే గడిచిందని చెప్పారు. తాము 6 నెలల్లో రూ.6 వేల కోట్ల అప్పులు చేశామని కేటీఆర్ అంటున్నారని, ఆ నిధులు ఎక్కడి నుంచి వచ్చాయో చెప్పాలని డిమాండ్ చేశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో కుంభకోణం వల్లే మేడిగడ్డ ప్రాజెక్ట్ కూలిపోయిందన్నారు. దోపిడీ ఎక్కడ బయటపడుతుందోనన్న భయంతోనే అమెరికా వెళ్లి, ప్రభాకర్‌రావును ఇండియాకు రానివ్వడం లేదని ఆరోపించారు. దోచుకు తిన్నోడికి దోపిడీయే కనబడుతుందని, మీ కుటుంబంలా తాము దోచుకోవడం లేదని మంత్రి అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాలనూ కాంగ్రెస్ పార్టీనే కైవసం చేసుకుంటుందని చెప్పారు. గత ప్రభుత్వంలో కేసీఆర్, కేటీఆర్, హరీశ్, కవిత కలిసి రూ.7 లక్షల కోట్ల అప్పులు చేసి రూ.2 లక్షల కోట్లు దోచుకున్నది. వాస్తవం కాదా? అని ప్రశ్నించారు. హరీశ్‌రావు మల్లన్న సాగర్ ప్రాజెక్ట్‌ను తీసుకువెళ్లి ఆలేరును ఎడారిగా మార్చారని విమర్శించారు. యువతకు ఉపాధి కోసం ఫార్మాసిటీ అంటూ మోసం చేశారని ఆరోపించారు.

# హైడ్రా యాక్షన్

(మొదటి తరువాయి)

మునిసిపాలిటీలోని కిష్టారెడ్డిపేట, పటేల్‌గూడలో ప్రభుత్వ భూముల్లోని నిర్మాణాలను నేలమట్టం చేసింది. కూకట్‌పల్లి శాంతినగర్‌లోని నల్లచెరువు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ పరిధిలో నాలుగు ఎకరాల విస్తీర్ణంలో, కిష్టారెడ్డిపేటలోని ఎకరంపైగా, పటేల్‌గూడలోని మూడు ఎకరాలకుపైగా విస్తీర్ణంలోని నిర్మాణాలను కూల్చివేసింది. ఒవెన్యూ, నీటి పారుదల, పట్టణ ప్రణాళిక విభాగం అధికారులతో కలిసి హైడ్రా బృందం కూల్చివేతలు చేపట్టింది. మూడు ప్రాంతాల్లోని 8ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఆక్రమణలు, భవనాలు తొలగించినట్టు హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ తెలిపారు. అయితే తమ సామాన్లను కూడా తీసుకునే సమయం ఇవ్వకుండా నిర్మాణాలు నేలమట్టం చేశారని బాధితులు లబోదిబోమన్నారు. అప్పులు చేసి చిన్న చిన్న వ్యాపారాలు చేసుకునే తాము హైడ్రా చర్యతో రూ.లక్షల్లో నష్టపోయి రోడ్డున పడ్డాయని ఆవేదన చెందారు

**కూకట్‌పల్లిలో 16 షెడ్లు నేలమట్టం..**

ఎప్పటిలానే ఉదయం 5గంటలకే యంత్రాలతో సహా వివిధ విభాగాల అధికారులు, హైడ్రా బృందాలు ఆయా ప్రాంతాలకు చేరుకున్నారు. భారీ పోలీస్ బందోబస్తు మధ్య కూల్చివేతలు ప్రారంభించారు. కూకట్‌పల్లి శాంతినగర్‌లోని నల్లచెరువు 27 ఎకరాల విస్తీర్ణంలో ఉంది. ఈ చెరువు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లోని దాదాపు నాలుగు ఎకరాల విస్తీర్ణంలో కొందరు వ్యక్తులు షెడ్లు నిర్మించి వ్యాపారాలు నిర్వహిస్తున్నారు. కేటరింగ్ కోసం కిచెన్‌లు ఏర్పాటు చేశారు. ఇతరత్రా వ్యాపారాలూ సాగుతున్నాయి. వాటిలో పనిచేసే కార్మికులు ఉండేందుకు తాత్కాలిక నివాసాలు నిర్మించారు. ఫిర్యాదుల నేపథ్యంలో పలుమార్లు చెరువును పరిశీలించిన హైడ్రా అధికారులు.. నిర్మాణాలు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లో ఉన్నట్టు నిర్ధారణకు వచ్చారు.

సర్వే నంబర్లు 66, 67, 68, 69లోని 16 వాణిజ్య షెడ్లు, ప్రహరీ గోడలను నేలమట్టం చేశారు. ఇందులో ఐదు కేటరింగ్ షెడ్లు, మూడు ఫ్లెక్సీ ప్రింటింగ్ నిర్మాణాలు, రెండు టెంట్ హౌస్‌లు, ఆరు గోడౌన్లు ఉన్నాయి. ఒక టెంట్‌హౌసకు చెందిన గోడౌన్‌లో సామాను బయటకు తీయకుండానే నేలమట్టం చేశారు. కూల్చివేతలను ప్రారంభించగానే వ్యాపారులు, అక్కడ నివసించేవారు అడ్డుకునే ప్రయత్నం చేశారు. తమకు అన్యాయం చేయొద్దంటూ అధికారులకు మొర పెట్టుకున్నారు. అయితే అధికారులు వారికి నచ్చజెప్పేందుకు ప్రయత్నిస్తూనే కూల్చివేతలను కొనసాగించారు.

# చిరంజీవికి అరుదైన గౌరవం

(మొదటి తరువాయి)



రికార్డు దక్కింది. హైదరాబాద్‌లో నిర్వహించిన వేడుకలో గిన్నిస్ బుక్ ప్రతినిధులు, బాలీవుడ్ నటుడు ఆమిర్ ఖాన్ ఈ అవార్డును చిరంజీవికి ప్రదానం చేశారు. ప్రముఖ దర్శకులు రాఘవేంద్రరావు, బి.గోపాల్, కోదండరామిరెడ్డి, గుణశేఖర్, బాబీతో పాటు నిర్మాతలు అల్లు అరవింద్, అశ్వనీదత్, శ్యామ్‌ప్రసాద్ రెడ్డి, సురేశ్ బాబు, జెమిని కిరణ్, మైత్రి రవిశంకర్, తమ్మారెడ్డి భరద్వాజ, కేఎస్ రామారావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. చిరంజీవికి అభినందనలు తెలిపారు.

# బోనస్ కాదు....బోగస్

(మొదటి తరువాయి)

బోనస్‌ను పెంచి మొత్తం రూ.370 కోట్లు ఇచ్చింది. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తొలి ఏడాది 2014లో సింగరేణి రూ.1,060 కోట్ల లాభాలను ఆర్జించింది. అందులో 21 శాతం బోనస్‌గా ప్రకటించగా వచ్చిన రూ.102 కోట్లను ఒక్కో కార్మికునికి రూ.17 వేలు ఇచ్చాం. 2018-19లో రికార్డు స్థాయిలో లాభాలు వచ్చాయి. ఆ ఏడాది ఒక్కో కార్మికుడికి రూ.లక్ష చెల్లించాం. 2023లో రూ.2,222 కోట్ల లాభాల్లో రూ.1.60 లక్షలు బోనస్‌గా అందజేశాం. బీఆర్ఎస్ ప్రభుత్వం పదేండ్లలో 60,369 మంది సింగరేణి కార్మికులకు రూ.2,780 కోట్ల లాభాలను బోనస్ ఇచ్చాం. కాని దానికి భిన్నంగా కాంగ్రెస్ సర్కార్ కార్మికులను మోసం చేసింది. డిప్యూటీ సీఎం చెప్పిన లెక్కల ప్రకారం ఈ ఏడాది సింగరేణి రూ.4,701 కోట్ల లాభాలను గడించింది. అందులో 33 శాతం వాటా (రూ.1,551కోట్లు) కార్మికులకు ఇచ్చామన్నారు. కార్మికులకు 33 శాతం వాటా ఇస్తే ఒక్కొక్కరికి రూ.3.70లక్షల లాభం రావాలి. కానీ ప్రభుత్వం రూ.1.90లక్షలు మాత్రమే బోనస్‌గా ప్రకటించింది. ఈ లెక్క ప్రకారం చూస్తే కేవలం 16.2శాతం లాభాల్లో వాటాగా ఇచ్చి, 33 శాతం అని మభ్యపెడుతున్నారు. ఇది ముమ్మాటికీ కార్మికులను దగా చేయడమే అవుతుంది. దీనిపై సీఎం నేరుగా సమాధానం చెప్పాలి" అని కేటీఆర్ డిమాండ్ చేశారు. కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం సింగరేణిని ప్రయివేటీకరణ చేయాలని చూస్తోందనీ, కాంగ్రెస్ దానికి సహకరిస్తోందని ఆరోపించారు. సింగరేణి లాభాల వాటాపై కార్మికులు స్థానిక కాంగ్రెస్ ఎమ్మెల్యేలపై ఒత్తిడి తీసుకురావాలని పిలుపునిచ్చారు.. సింగరేణి అధికార గుర్తింపు సంఘం ఏఐటీయూసీతో పాటు, సీపీఐ, బీజేపీ నేతలు ఈ అంశంలో స్పందించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. టెండర్లపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి అమృత్ టెండర్లపై సిట్టింగ్ జడ్జి, లేదా సెంట్రల్ విజిలెన్స్ కమిషన్‌తో విచారణ జరిపించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. మంత్రి పొంగులేటి చేసిన వ్యాఖ్యలపై కేటీఆర్ ఘాటుగా స్పందించారు. కేవలం రూ. రెండు కోట్ల లాభం ఉన్న కంపెనీకి రూ.1,000 కోట్ల కాంట్రాక్టు ఎలా ఇస్తారని ప్రశ్నించారు. ఇప్పటికైనా జరిగిన తప్పును ఒప్పుకొని జరిగిన టెండర్లను సీఎం వెంటనే రద్దు చేయాలని డిమండ్ చేశారు. అమృత్ నిధుల విషయంలో కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజరు నుంచి మొదలుకొని ఒక్క ఎంపీ కూడా ఎందుకు మాట్లాడటం లేదని నిలదీశారు. ఫార్మాసిటీ రద్దు చేస్తున్నామనీ, సీఎంతో పాటు మంత్రి శ్రీధర్ బాబు మీడియాకు చెప్పి, న్యాయస్థానంలో మాత్రం అలాంటిదేమి లేదని తప్పుడు అఫిడవిట్ దాఖలు చేశారని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం న్యాయస్థానాలను కూడా తప్పు దోవ పట్టిస్తున్నదని ఆరోపించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను పార్టీలో చేర్చుకుని, అధికారికంగా మాత్రం చేర్చుకోలేదని చెబుతున్నారని దుయ్యబట్టారు.

# నాపై అవినీతిపరుడిగా ముద్రవేసే కుట్ర

(మొదటి తరువాయి)

జరిగిన 'జనతా కీ అదాలత్' కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. 'ప్రధాని మోడీ మాపై కుట్ర పన్నారు. నన్ను, (ఆప్ నేత) మనీశ్ సిసోడియాను అవినీతిపరులుగా నిరూపించేందుకు కుట్ర పన్నారు. మా ప్రతిష్టను దెబ్బతీసేందుకు ప్రయత్నించారు' అని విమర్శించారు. పదేండ్లుగా నిజాయితీతో ఢిల్లీ ప్రభుత్వాన్ని నడిపానని కేజ్రీవాల్ తెలిపారు. 'సీఎం కుర్చీపై వ్యామోహం లేకపోవడం వల్లే రాజీనామా చేశా. డబ్బు సంపాదించడానికి కాదు, దేశ రాజకీయాలను మార్చేందుకే వచ్చా' అని అన్నారు. సీఎం పదవికి రాజీనామా చేసిన తాను మరికొద్ది రోజుల్లో సీఎం అధికార నివాసం నుంచి వెళ్లిపోతానని తెలిపారు. పదేండ్లపాటు సీఎంగా ఉండి కూడా ఢిల్లీలో తనకు సొంత ఇల్లు లేదన్నారు.మరోవైపు తనను అవినీతిపరుడని బీజేపీ అనడంతో బాధపడ్డానని కేజ్రీవాల్ ఆవేదన వ్యక్తం చేశారు. 'కేజ్రీవాల్ నిజాయితీ లేనివాడైతే ప్రజలకు ఉచిత విద్యుత్తు, మహిళలకు ఉచిత బస్సు ఇచ్చేవాడా? పిల్లల కోసం స్కూళ్లు కట్టిం చేవాడా? ఆస్పత్రుల్లో వైద్యం ఉచితంగా అందించేవాడా?' అని ప్రశ్నించారు. 22 రాష్ట్రాల్లో బీజేపీ అధికారంలో ఉందని, వారు ఏ రాష్ట్రంలోనైనా ఉచిత విద్యుత్తు లేదా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించారా? అని నిలదీశారు. 'నేను దొంగనా? నన్ను జైలుకు పంపిన వ్యక్తులు దొంగలా?' అని ప్రశ్నించారు.





ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక
సోమవారం 23 సెప్టెంబర్ 2024

# ఘనంగా వినాయక నిమర్జనం వేడుకలు..

## లడ్డును కైవసం చేసుకున్న బర్రె రాజ్ కుమార్ కుటుంబ సభ్యులు..



ప్రజావినికిడి,(ఎల్బీనగర్): సెప్టెంబర్ 22, రంగారెడ్డి జిల్లా అబ్దుల్లా పూర్ మెట్ మండలం కుంట్లూర్ శ్రీరామ్ కాలనిలో గణేష్ నిమర్జన వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో పెద్ద అంబర్ పెట్ మున్సిపాలిటి వైస్ చైర్మన్ చామ సంపూర్ణ విజయ్ శేఖర్ రెడ్డి,కౌన్సిలర్లు జోర్క గీత శ్రీరాములు,గ్యారాల శ్రీను ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. గణేష్ కమిటీ నిర్వహించిన లడ్డు వేలంలో రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ చైర్మన్ బర్రె రాజ్ కుమార్ కుటుంబ సభ్యులు 1,11,116 రూపాయలకు లడ్డును దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో బర్రె రాజ్ కుమార్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు,కాలనీ వాసులు పెద్ద ఎత్తన పాల్గొని అనంతరం ఆట పాటలతో నృత్య ప్రదర్శన చేస్తు వినాయకుడి ఊరేగింపు కొనసాగించారు. ఈ సందర్భంగా బర్రెరాజ్ కుమార్ మాట్లాడుతూ, గణేష్ నవరాత్రి వేడుకలు వాడ వాడాన ఎంతో వైభవంగా నిర్వహించడం జరుగుతుందని ఇలాంటి సాంప్రదాయంను భవిష్యత్ తారలు కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఆ గణనాథుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో బర్రె రాజ్ కుమార్ కుటుంబ సభ్యులు తండ్రి బర్రె నరసింహ తల్లి లక్ష్మమ్మలు,తమ్ముడు అశోక్,సతీమణి రాజేశ్వరి కుమార్తెలు సాయలిల,దివ్య సాయి,కుమారుడు వినయ్ కుమార్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఏడుపాయల దుర్గమ్మను దర్శించుకున్న మహేష్ ముదిరాజ్



ప్రజావినికిడి,(అంబర్ పేట్): ఏడుపాయల దుర్గ భవాని అమ్మవారిని అంబర్ పెట్ బిఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి మహేష్ ముదిరాజ్ ఆదివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అధికారులు మహేష్ ముదిరాజ్ నీ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంతోష్ గౌడ్,అనిల్,విజయ్, ప్రకాష్, నాని తదితరులు పాల్గొన్నారు.

# కన్హ శాంతి వనంలో మొక్క నాటిన రాష్ట్రమంత్రి జూపల్లి కృష్ణారావు..



ప్రజావినికిడి,(నందిగామ): నందిగామ మండలం చేగూరు కన్హ శాంతి వనంలో ఇంటర్నేషనల్ యూత్ క్రైండ్ నెస్ సెమినార్ ముగింపు సమావేశానికి వచ్చిన రాష్ట్ర మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు శాంతి వనంలో మొక్క నాటారు. మంత్రి వెంట షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్,కన్హ వ్యవస్థాపకులు దాజీ, మధు తదితరులు పాల్గొన్నారు.

# యాదగిరిగుట్ట మీద భక్తులకు 200 గదులు..

## దాతల సహకారంతో నిర్మాణానికి ప్రతిపాదన..

## ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన అధికారులు..



ప్రజావినికిడి,(యాదాద్రి): యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహస్వామి ఆలయానికి వస్తున్న భక్తులకు గుట్ట మీద.. వసతి పరంగా తీవ్ర ఇబ్బందులు ఎదురవుతుండటంతో కొత్తగా 200 గదులను నిర్మించాలన్న ప్రతిపాదన ముందుకొచ్చింది. రాత్రి కొండపైనే బసచేసి, స్వామివారిని దర్శించుకునే భక్తుల కోసం వసతి గదులు నిర్మించాలన్న ప్రతిపాదనను దేవాదాయశాఖ అధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. ప్రభుత్వం అనుమతించిన పక్షంలో దాతల సహకారంతో గదులు నిర్మించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. బాలాలయం స్థానంలో, శివాలయం వెనుక ప్రాంతంలో దాదాపు 200 వరకు గదులు నిర్మించే అవకాశం ఉంది. ఈ ప్రతిపాదన కార్యరూపం దాల్చితే గుట్ట మీద భక్తుల బసకు శాశ్వత ఏర్పాటు చేసినట్లవుతుందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ప్రస్తుతం,గుట్టపైన హరిత హోటల్ గదులు మాత్రమే అందుబాటులో ఉన్నాయి. అవి పరిమితంగా ఉండటంతో భక్తులు కొండ కింద బస చేయాల్సి వస్తోంది. తెల్లవారు జామున స్వామివారి ఆర్జిత సేవల్లో పాల్గొనాలంటే.. కొండ కింది నుంచి పైకి రావాలి. అయితే, ఉదయం వేళ బస్సులు సమయానికి రాకపోవడంతో భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వీటన్నింటికీ పరిష్కారంగా గుట్ట పైనే పెద్ద సంఖ్యలో గదులు ఏర్పాటు చేస్తే భక్తుల ఇక్కట్లు తీరుతాయి. ఆలయ అభివృద్ధి పనులతోపాటు భక్తులకు సౌకర్యాలపై ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ నేపథ్యంలో, సమస్యల పరిష్కారానికి అధికారులు ప్రయత్నాలు ప్రారంభించారు. మరోవైపు,కంచి కామకోటి పీఠం ఆధ్వర్యంలో రాయిగిరిలో 20 ఎకరాల్లో రూ.43 కోట్లతో వేదపాఠశాలను నిర్మించేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. యాదగిరిగుట్టలో పూజా కార్యక్రమాలకు పూలు, తులసీదళాలను బయటి నుంచి కొనకుండా దేవాలయ భూముల్లోనే వాటి పెంపకాన్ని చేపట్టేలా చర్యలు తీసుకుంటోంది.

# శ్రీ విరాట్ విశ్వకర్మ భగవానుడి మహా హెూమంలో

## పాల్గొన్న మీర్ పేట్ కార్పొరేటర్ పసునూరి బిక్షపతి చారి..






**ప్రజావినికిడి,(ఉప్పల్):** తెలంగాణ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంఘం ఉప్పల్ భగయత్ నందు అలాగే మహేశ్వరం నియోజకవర్గం బడంగ్పేట్ కార్పొరేషన్ అల్మాస్గూడ విశ్వబ్రాహ్మణ సంఘం అడవి రెడ్డి గార్డెన్ లో ఏర్పాటుచేసిన శ్రీ విరాట్ విశ్వకర్మ భగవానుడి మహా హెూమంలో అలాగే విశ్వకర్మ భగవానుడికి పూజలో పాల్గొన్న మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యులు గౌరవ తల్లోజు ఆచారి అలాగే మాజీ స్పీకర్ ప్రస్తుత ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనా చారి అలాగే గౌరవ మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ అలాగే మాజీ మంత్రివర్యులు మహేశ్వరం నియోజకవర్గం శాసన సభ్యురాలు పటోళ్ల సబితా ఇంద్రా రెడ్డి అలాగే మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ రాష్ట్ర నాయకులు అందెల శ్రీరాములు యాదవ్ మాజీ బీసీ కమిషన్ ఉపేంద్ర చారి సాహిత్య కళ అకాడమీ మాజీ చైర్మన్ జూలూరి గౌరీ శంకర్ యజ్ఞ కమిటీ చైర్మన్ లాలుకోట వెంకటాచారి విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు వేములవాడ మదన్మోహన్ చారి మనుమయ సంఘం అధ్యక్షులు సుంకోజు కృష్ణమాచారి కుందారం గణేష్ చారి,రంగారెడ్డి జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు పులిగిల్ల శ్రీనివాస్ చారి అలాగే రాష్ట్ర జిల్ల విశ్వబ్రాహ్మణ సీనియర్ హిందూ బంధువులు అందరూ పాల్గొన్నారు. ఈ సందర్భంగా విశ్వకర్మ యజ్ఞ కమిటీ సభ్యులు అందరినీ విశ్వకర్మ భగవానుడి ఫోటో గిఫ్ట్ గా ఇచ్చి ఘనంగా శాలువాతో సత్కరించారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ, ప్రపంచపు తొలి వాస్తు శిల్పిగా,సృష్టికర్తగా విరాట్ విశ్వకర్మ భగవానుడు పేరుగాంచారని, దేవతల గురువైన భగవాన్ విరాట్ విశ్వకర్మ సైన్స్ కూడా కనిపెట్టలేని ఎన్నో గొప్ప నిర్మాణాలు చేశారన్నారు,సైన్స్ ఎంతగా అభివృద్ధి చెందినప్పటికీ విశ్వకర్మ వేసిన బీజమే దినదిన అభివృద్ధి చెందుతుందన్నారు. కావున కులాలకు అతీతంగా హిందువులందరూ విశ్వకర్మ తత్వాన్ని అర్థం చేసుకొని ముందుకు సాగాలని పులిపినిచ్చారు. ఇంతటి మంచి కార్యక్రమాన్ని నిర్వహించిన కమిటీ సభ్యులకు అల్మాస్గూడ విశ్వబ్రాహ్మణ సంఘం యజ్ఞ కమిటీ సభ్యులకు అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు.

## కాంగ్రెస్ కోసం 40 సంవత్సరాలు కృషి చేసిన

# కానీ ఎలాంటి ఫలితం లేదు

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గజ్జి శ్రీనివాస్ యాదవ్...



ప్రజావినికిడి,(హయత్‌నగర్): కాంగ్రెస్ పార్టీ కోసం 40 సంవత్సరాల నుండి ఎల్బీనగర్ కాంగ్రెస్ జెండా పట్టుకుని నిజమైన కార్యకర్తలను అధిష్టానం పట్టించుకోకపోవడం బాధాకరమని కాంగ్రెస్ సీనియర్ నాయకులు గజ్జి శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. ఆయన ఆదివారం నాడు మీడియాతో మాట్లాడుతూ,గడ్డి అన్నారం మార్కెట్ కమిటీలో ఇతర పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీకి వచ్చిన వారికి పదవులు దక్కాయని నిజమైన కార్యకర్తలు జీర్ణించుకోలేకపోతున్నారని,ఇప్పటికైనా రాష్ట్ర అధిష్టానం నూతన అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో పార్టీ కోసం పనిచేసిన వారిని గుర్తించాలని, రాష్ట్రంలో మిగిలినటువంటి నామినేటెడ్ పదవులును పని చేసిన వారిని గుర్తించి ఇవ్వాలని ఆయన కోరారు. పార్టీ కోసం పనిచేసిన కార్యకర్తలను గుర్తిస్తే రానున్న గ్రామపంచాయతీ, మున్సిపాలిటీ ఎన్నికల్లో గట్టిగా పనిచేస్తారని అదేవిధంగా రాష్ట్ర అధిష్టానం నామినేటెడ్ పోస్టులు ఇచ్చేముందు పార్టీ కోసం ఎవరు పని చేశారని గుర్తించాలని ఆయన కోరారు. 40 సంవత్సరాల నుంచి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త స్థాయి నుండి ఎదుగుతూ,2008లో రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడిగా, 2014లో రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ జనరల్ సెక్రెటరీగా 2018 రంగారెడ్డి జిల్లా కమిటీ అధ్యక్షునిగా పనిచేశానని. నా40 సంవత్సరాల అనుభవంలో ముగ్గురు ఎమ్మెల్యేలు సుధీర్ కుమార్,మల్రెడ్డి రంగారెడ్డి,సుధీర్ రెడి,ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీకి ఎన్నో సేవలు అందించానని, పార్టీ కోసం గడపగడపకు తిరుగుతూ, బ్యానర్లు,జెండా పట్టుకుంటూ,స్టిక్కర్లు అతికించుకుంటూ,ఎంతో కష్టపడ్డానుని,కానీ ఈనాడు పదవులు ఇవ్వడంలో అన్యాయం జరిగిందని ఆయన అవేదన వ్యక్తం చేశారు. ఎల్బీనగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ కష్ట కాలంలో ఉన్నప్పుడు కార్యకర్తలకు ధైర్యం చెప్పి పార్టీలో క్రియాశీలకంగా పనిచేశానని,నాకు పార్టీ నుంచి ఇప్పటివరకు గుర్తింపు దక్కలేదని,ఇప్పటికైనా నన్ను గుర్తించి నామినేటెడ్ పదవి ఇవ్వగలరని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్‌ను వేడుకున్నారు. కాంగ్రెస్ పార్టీని సోనియాగాంధీని నమ్ముకుని ఇప్పటివరకు పని చేస్తూనే ఉన్నాను కానీ ఇప్పటికైనా పదవులు ఇచ్చే ముందు పనిచేసిన వారిని గుర్తించాలని ఆయన కోరారు.

# ఎస్టీ వర్గీకరణ చేపట్టాలి..

## ప్రొఫెసర్ హరగోపాల్..



ప్రజావినికిడి, (ముషీరాబాద్): ఎస్సీ వర్గీకరణ తరహాలో ఎస్టీ వర్గీకరణ కూడా చేయాలని ఇది ఆదివాసీల డిమాండ్ న్యాయమైందని ప్రొఫెసర్ హరగోపాల్ అన్నారు. ఆదివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తుడుం దెబ్బ ఆదివాసీల సంఘాల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో ఎస్టీ వర్గీకరణ పై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న హరగోపాల్ మాట్లాడుతూ,ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నామని అదే తరహాలో ఎస్టీలో ఏబీసీడీలు నిర్వహిస్తే సామాజిక న్యాయం జరుగుతుందన్నారు. సుప్రీంకోర్టు తీర్పు రాష్ట్ర ప్రభుత్వానికే పరిమితమైందని అన్నారు. ఎస్టీ వర్గీకరణ చేపట్టాలని లేని పక్షాన ఉద్యమాలు తప్పవని హెచ్చరించారు. మన భూమి, మన సంపద మనకు దక్కాలంటే పోరాటం తప్పదన్నారు. కేంద్ర ప్రభుత్వంపై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తీసుకురావాలన్నారు. సామాజిక న్యాయం దక్కలేదు. కాబట్టే ఎస్సీ వర్గీకరణకు సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిందని గుర్తు చేశారు. ఎస్సీ రిజర్వేషన్లో ఎక్కువగా లంబాడీలే లబ్దిపొందినందున వర్గీకరణ చేపడితే అందరికి సామాజిక న్యాయం దక్కుతుందన్నారు. ఈ వర్గీకరణ విషయంలో లంబాడీలు కూడా మద్దతు తెలుపాలని ఆయన కోరారు. తుడుం దెబ్బ జాతీయ కన్వీనర్ రమణాల లక్ష్మయ్య మాట్లాడుతూ గత 50 ఏళ్ళుగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలలో వస్తున్న ఎస్టీ రిజర్వేషన్లో ఎక్కువగా బబ్ది పొందినడి లంబాడీలే నని అన్నారు. విద్యా, ఉద్యోగ,ఉపాధి, రాజకీయాల్లో ఎక్కువగా లంబాడీలే లబ్ది పొందారని అన్నారు. ఆదివాసీల భూములు కూడాలంబాడీల చేతుల్లోకి వెళ్లిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. రిజర్వేషన్ ఫలాలు ఆదిమా తెగలకు దక్కడం లేదన్నారు. ఏజెన్సీ ప్రాంతాలలో ఉన్న భూములను బినామి పేరులతో లాక్కుంటున్నారని ఆరోపించారు. ఆదిమా తెగలకు జరుగుతున్న అన్యాయాలను పరిగణలోకి తీసుకొని ఎస్టీ వర్గీకరణ చేపట్టాలన్నారు. దీనికి ఒక ప్రత్యేక కమీషన్ను వేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు పట్నం ఉపేందర్,జేఏసీ చైర్మన్ పాయం సత్యనారాయణ, సలహాదారులు పొడుగు శ్రీనాథ్,వివిధ సంఘాల నాయకులు రత్నం,వెంకటేశ్వర్లు, కొమురం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగాయెహెూవా సాక్షుల ప్రాదేశిక సమావేశాలు..





ప్రజావినికిడి,(కొంపల్లి): యెహెూవా సాక్షుల ప్రాదేశిక సమావేశాలు అంశంలో గల యెహెూవా సాక్షుల సమావేశాలు మూడు రోజుల పాటు కొంపల్లి లోని హైందవ గౌరిక్ కన్వెన్షన్ సెంటర్లో సెప్టెంబర్ 20 నుండి 22 వరకు జరిగాయి ఈ సమావేశంలో మంచి వార్త అందరికీ ఎందుకు అవసరం మన చుట్టూ చెడు వార్తలు ఉన్న మనం ఆందోళన చెందకుండా పాజిటివ్ గా ఎలా ఉండొచ్చు ఈ సమావేశాల్లో నేర్పించబడ్డాయి.. చిన్నపిల్లలు,పెద్దలు, కుటుంబాలు సంతోషంగా ఎలా ఉండొచ్చు మంచి అలవాట్లను ఎలా పెంపొందించుకోవచ్చు ఈ మూడు రోజులు చర్చించబడ్డాయి వీడియో డ్రామాలు,వీడియో ప్రజెంటేషన్లు అందర్నీ ఆకట్టుకున్నాయి దాదాపు 2700 మంది ఈ సమావేశానికి హాజరయ్యారు ఈ సమావేశాల ద్వారా పరిస్థితులు రోజురోజుకీ దిగజారిపోతున్నప్పటికీ పాజిటివ్ గాఎలా ఉండాలో నేర్చుకున్నాము అని చాలామంది కుటుంబ పెద్దలు, చిన్నప్పటినుండే పనులు నేర్చుకోవడం ఎందుకు ప్రాముఖ్యమో నేర్చుకున్నామని పిల్లలు వ్యాఖ్యానించారని యెహెూవా సాక్షుల స్థానిక ప్రతినిధి కే వినోద్ కుమార్ తెలియజేశారు. ఈ సమావేశాలు వచ్చేవారం సెప్టెంబర్ 27 నుండి 29 వరకు విజయవాడలో మురళి రిసార్ట్స్ లో జరుగుతాయని వినోద్ కుమార్ తెలియజేశారు.

# రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేయాలి..

**ఎన్నికల ప్రక్రియలో బదిలీ అయిన తహశీల్దార్లను పూర్వ జిల్లాలకు బదిలీ చేయాలి..**

**317 జీవో ద్వారా బదిలీ అయిన అధికారులనూ పూర్వ జిల్లాలకు బదిలీ చేయాలి..**

**వీఆర్వో,వీఆర్ఏలను తిరిగి రెవెన్యూ శాఖలోకి తీసుకురావాలి..**

**అన్ని స్థాయిల్లో అర్హులైన వారికి పదోన్నతులు కల్పించాలి..**

**టెక్నికల్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలి..**

**ఈనెల 29న 900 మంది తహశీల్దార్లతోను, అక్టోబరు 6న డిప్యూటీ కలెక్టర్స్,అదనపు కలెక్టర్లు 250 మందితో ప్రత్యేకంగా భేటీ కానున్న మంత్రి పొంగులేటి...**



**ప్రజావినికిడి,(హైదరాబాద్): సెప్టెంబర్ 22:** మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి డిప్యూటీ కలెక్టర్స్ అసోసియేషన్, తెలంగాణ తహశీల్దార్స్ అసోసియేషన్, తెలంగాణ వీఆర్వో అసోసియేషన్, తెలంగాణ రాష్ట్ర వీఆర్ఏ హక్కుల సాధన సమితి, తెలంగాణ రీడిప్లాయిడ్ వీఆర్వో అసోసియేషన్, తెలంగాణ రెవెన్యూ టెక్నికల్ ఎంప్లాయిస్ అసోసియేషన్‌ల పలు వినతులు అందజేశారు.రెవెన్యూ శాఖకు సంబంధించిన ఉద్యోగుల సంఘాలతో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి నిర్వహించిన సమావేశంలో తెలంగాణ ఉద్యోగుల జేఏసీ చైర్మన్, డిప్యూటీ కలెక్టర్స్ అసోసియేషన్ తెలంగాణ అధ్యక్షుడు వి.లచ్చిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రెవెన్యూ శాఖ వివిధ స్థాయిల్లో ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని
మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి డిప్యూటీ కలెక్టర్స్ అసోసియేషన్, తెలంగాణ తహశీల్దార్స్ అసోసియేషన్, తెలంగాణ వీఆర్వో అసోసియేషన్, తెలంగాణ రాష్ట్ర వీఆర్ఏ హక్కుల సాధన సమితి, తెలంగాణ రీడిప్లాయిడ్ వీఆర్వో అసోసియేషన్, తెలంగాణ రెవెన్యూ టెక్నికల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ లు సంయుక్తంగా విజ్ఞప్తి చేశారు.రెవెన్యూ శాఖకు సంబంధించిన ఉద్యోగుల సంఘాలతో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి నిర్వహించిన సమావేశంలో తెలంగాణ ఉద్యోగుల జేఏసీ చైర్మన్, డిప్యూటీ కలెక్టర్స్ అసోసియేషన్ తెలంగాణ అధ్యక్షుడు వి.లచ్చిరెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా రెవెన్యూ శాఖ వివిధ స్థాయిల్లో ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని మంత్రిని కోరారు.ఆయా సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. వీటిపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారు సానుకూలంగా స్పందించారు.ఈనెల 29న రాష్ట్రంలోని 900 మంది తహశీల్దార్లతోను, అక్టోబరు 6న డిప్యూటీ కలెక్టర్స్,అదనపు కలెక్టర్లు 250 మందితో ప్రత్యేకంగా భేటీ కానున్నట్లుగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. అన్ని సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన భరోసా ఇచ్చారు.
డిప్యూటీ కలెక్టర్స్ అసోసియేషన్ తెలంగాణ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణ, తెలంగాణ తహశీల్దార్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్.రాములు, ప్రధాన కార్యదర్శి రమేశ్ పాక, తెలంగాణ వీఆర్వో అసోసియేషన్ అధ్యక్షుడు గరికె ఉపేందర్ రావు, తెలంగాణ రాష్ట్ర వీఆర్ఏ హక్కుల సాధన సమితి చైర్మన్ ఆర్.విజయ్,కన్వీనర్ కె.సత్యనారాయణ, తెలంగాణ రీడిప్లాయిడ్ వీఆర్వో అసోసియేషన్ అధ్యక్షుడు వింజమూరి ఈశ్వర్,ప్రధాన కార్యదర్శి కిరణ్ కుమార్ రెడ్డి, తెలంగాణ రెవెన్యూ టెక్నికల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షుడు కె.రఘు, ఎం.భూమేశ్ తదితరులు పాల్గొన్నారు.
మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి వివిధ అంశాలపై విజ్ఞప్తి చేశారు.ఎన్నికల ప్రక్రియలో భాగంగా వేరే ప్రాంతాలకు బదిలీ అయిన తహశీల్దార్లను, 317 జీవో ద్వారా బదిలీ అయిన తహశీల్దార్లు, ఇతర రెవెన్యూ అధికారులను తిరిగి పూర్వ జిల్లాలకు బదిలీ చేయాలి. 03.07.2024 తేదీన జారీ అయిన జీవో.80 ఫైనాన్స్ (హెచ్ఆర్ఎం-1) నుంచి వీరికి మినహాయింపు కల్పించాలి.రెవెన్యూ శాఖ నుంచి ఇతర శాఖలకు సర్దుబాటు చేసిన వీఆర్వోలు, వీఆర్ఏలను తిరిగి రెవెన్యూ శాఖలోకి తీసుకురావాలి.అన్ని స్థాయిల్లో రెవెన్యూ ఉద్యోగులకు పదోన్నతులు కల్పించాలి.సీసీఎల్ఏ సహా అన్ని రెవెన్యూ కార్యాలయాల్లో ఖాళీలను భర్తీ చేసి, ఉద్యోగులపై పనిభారం తగ్గించాలి.
తహశీల్దార్ల అద్దె వాహనాల బిల్లులు 15 రోజుల్లో వచ్చేలా చూడాలి. అద్దె వాహనాలకు చెల్లించే మొత్తాన్ని నెలకు రూ.33,000 నుంచి రూ.50,000 వేలకు పెంచాలి.ఎన్నికల వ్యయం సహా ఇతర అన్ని బిల్లులు త్వరగా మంజూరయ్యేలా చూడాలి.చిన్న చిన్న సమస్యలకు తహశీల్దార్లు,ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్‌లపై కేసులు నమోదు చేయకుండా పోలీసు అధికారులకు ఆదేశాలు ఇవ్వాలి.
పదోన్నతులపై ఇతర జిల్లాల్లో జూనియర్ అసిస్టెంట్లు,రికార్డ్ అసిస్టెంట్లుగా పని చేస్తున్న వారిని తిరిగి సొంత జిల్లాలకు బదిలీ చేసేలా చర్యలు తీసుకోగలరని విజ్ఞప్తి చేస్తున్నాము.
కొత్త ఆర్వోఆర్ చట్టం అమలు, ఇప్పుడున్న చట్టాల అమలు కోసం రెవెన్యూ ఉద్యోగులకు శిక్షణ ఇచ్చేందుకు ప్రత్యేక శిక్షణ సంస్థను ఏర్పాటు చేయాలి. అద్దె కార్యాలయాల స్థానంలో మండల, డివిజనల్ కార్యాలయాలకు కొత్త భవనాలు నిర్మించాలి.
ప్రతి గ్రామానికి ఒక జూనియర్ రెవెన్యూ అధికారి ఉండాలని కోరుతున్నాము.వీఆర్వో,వీఆర్ఏల కారుణ్య నియామకాలు చేపట్టాలి.
వీఆర్వోలకు సర్వీస్ ప్రొటెక్షన్,పే ప్రొటెక్షన్ కల్పించాలి.కామన్ సీనియార్టీ ద్వారా పదోన్నతులు కల్పించాలి.జీవో 81 ప్రకారం తక్కువ సమయంలో ఎలాంటి బెనిఫిట్స్ పొందకుండా పదవీ విరమణ చేస్తున్న 55 ఏళ్ల నుంచి 61 ఏళ్ల వయస్సు గల వీఆర్ఏల వారసులకు ఉద్యోగాలు ఇచ్చి 2500 దళిత కుటుంబాలను ఆదుకోవాలి.
టెక్నికల్ మేనేజర్లు (హెచ్‌హెచ్‌పీలు), టైపిస్ట్ కమ్ కంప్యూటర్ అపరేటర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలి. ఏజెన్సీ వ్యవస్థను తొలగించాలి. సీనియారిటీ ప్రకారం జీతభత్యాలు చెల్లించాలి. ఈహెచ్‌ఎస్ అమలు చేయాలి.



## జాతీయస్థాయి కరాటేలో కడియాల కుంట తండా విద్యార్థి ప్రతిభ

ప్రజావినికిడి,(షాద్ నగర్):
షాద్ నగర్ గ్రీన్ గార్డెన్ లో జరిగిన జాతీయస్థాయి కరాటే ఛాంపియన్షి పోటీలలో కడియాలకుంట తండా గ్రామపంచాయతీకి చెందిన మెగావాత్ జశ్విక పాల్గొని మొదటి స్థానం మరియు మెగావత్ మహేష్ ద్వితీయ స్థానం గెలుపొందడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా మెడల్స్ అందుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాస్టర్ నరేందర్ నాయక్ రాహుల్ నాయక్ పాల్గొన్నారు

## వి వి సుబ్బారావు సంతాప సభ ను నిర్వహించిన విశ్రాంతి ఉద్యోగుల సంక్షేమ సాంస్కృతిక సంఘం..



ప్రజావినికిడి,(ఎల్బీనగర్):



ఎన్జీవోస్ కాలనీలోని ఆర్ఎస్ఎస్ గ్రౌండ్ లో ఉన్న ప్రశాంత నిలయంలో ఆదివారం రోజు విశ్రాంతి ఉద్యోగుల సంక్షేమ అలాగే సాంస్కృతిక సంఘం వారు,ఎన్జీవోస్ కాలనీ సంక్షేమ సంఘం వారు అలాగే తెలంగాణ రాష్ట్ర రంగస్థలం కళాకారుల అభిమానం సమైక్యవారు సంయుక్తంగా నిర్వహించిన కీర్తిశేషులు గౌరవనీయులు పెద్దలు వివి సుబ్బారావు సంతాపసభ ఏర్పాటు చేయడం జరిగింది ఈ సభలో అన్ని సంఘాల వారు పాల్గొని సుబ్బారావుతో వారికున్న అనుబంధాన్ని వారి యొక్క ఆశయాలను వారి యొక్క గొప్పతనాన్ని కొని ఆడారు.ఎన్జీవోస్ కాలనీ లో వున్న సంఘాలకు ముఖ్య సలహాదారులుగా వారు చేసిన సేవలను తలుచుకుని వారి కుటుంబ సభ్యుల సమక్షంలో కుటుంబ సభ్యులు అందరికీ ధైర్యాన్ని కలగజేసే విధంగాను సుబ్బారావు ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటూ తమ యొక్క సంతాపాన్నివచ్చిన సభ్యులు తెలియజేశారు.ఈసభకు వచ్చినవారందరికి సుబ్బారావు కుటుంబసభ్యులకు పివికె సోమయాజులు, కార్యదర్శి గా ధన్యవాదాలు తెలియజేశారు.

## రవీంద్రభారతిలో సీతారాం ఏచూరి సంస్మరణ సభ...

**పాల్గొన్న కాంగ్రెస్ నేత కాటూరి రమేష్...**



**ప్రజావినికిడి,(హైదరాబాద్): సెప్టెంబర్ 22:** రవీంద్రభారతిలో సిపిఐ (ఎం) జాతీయ ప్రధాన కార్యదర్శి, కమ్యూనిస్టు ఉద్యమం నేత సీతారాం ఏచూరి సంస్మరణ సభ జరిగింది.కాంగ్రెస్ పార్టీ జూబ్లీహిల్స్ డివిజన్ అధ్యక్షులు కాటూరి రమేష్ పాల్గొని ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాటూరి రమేష్ మాట్లాడుతూ, సీతారాం ఏచూరి వారి జీవితకాలం నిరుపేద ప్రజలకు అండగా నిలబడ్డాడని,అలాంటి మహానుభావుడు ఈరోజు మన మధ్యలో లేకపోవడం చాలా బాధాకరమని,క్రింది కార్యకర్త స్థాయి నుండి జాతీయ స్థాయి వరకు సిపిఐఎం జాతీయ కార్యదర్శిగా ఎదిగిన గొప్ప నేత సీతారాం ఏచూరి కొనియాడారు. సంస్మరణ సభలో ఏ బ్లాక్ అద్యక్షులు బబ్లూ, మచ్చల విష్ణు,గుంజ ఆంజనేయులు,హరి, ఉదయ్,బైండ్ల శ్రీనివాస్,శరత్, విశ్వనాథ్,షేక్ ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

# మానవాళి మనుగడను కాపాడాలి..

**రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు..**

**ఇంటర్నేషనల్ యూత్ కైండ్ నెస్ సెమినార్ ముగింపు సమావేశం..**

**శాంతిని నెలకొల్పాలి**

**- ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్.**



ప్రజావినికిడి,(షాద్ నగర్):
ప్రపంచంలో మానవాళి మనుగడ కేవలం శాంతి, సామరస్యాలతోనే కుదురుతాయని, మానవాళి భవిష్యత్తుకు అందరూ ప్రయత్నం చేయడం ఎంతో గొప్ప విషయమని రాష్ట్ర ఎక్సైజ్,పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ఆదివారం ఇంటర్నేషనల్ యూత్ కైండ్ నెస్ సెమినార్ ముగింపు సమావేశం సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు తోపాటు షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హాజరయ్యారు. నియోజక వర్గంలోని నందిగామ మండలం చెగూర్ కన్హ శాంతి వనంలో ఇంటర్నేషనల్ యూత్ కైండ్ నెస్ సెమినార్ ముగింపు సమావేశంలో సమావేశాలను ఉద్దేశించి మంత్రి జూపల్లి కృష్ణారావు, స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ, ప్రపంచంలోనే అత్యంత విలువైన సేవలను ఇక్కడ కన్హ శాంతి వనంలో కొనసాగించడం గొప్ప విషయం అని అభినందించారు. ప్రపంచ శాంతి సౌభ్రాతృత్వాల కోసం కృషి చేస్తున్న తీరు ఎంతో గొప్పదని అన్నారు.యువతను దృష్టిలో పెట్టుకొని నిర్వహిస్తున్న ఇంటర్నేషనల్ సెమినార్ కోసం దేశ విదేశాల నుండి ఇక్కడికి ప్రతి నిధులు రావడం సంతోషకరమని వారు అన్నారు. కన్హ శాంతి వనం ఈ ప్రాంతానికి ఈ దేశానికి తద్వారా ప్రపంచానికి ఒక మంచి సంకేతాలను అందజేస్తుందని అన్నారు. ప్రభుత్వం తరఫున ఏ సహాయం కావాలన్నా తప్పకుండా వారికి లభిస్తుందని భరోసా ఇచ్చారు. మానవాళి భవిష్యత్తుకు కన్హ శాంతివనం లో జరిగే ప్రతీ కార్యక్రమం ఒక దిక్సూచి లాంటిదని వారు పేర్కొన్నారు. ఒకప్పుడు ఖాళీ స్థలాలుగా బీడు వారినట్లు కనిపించేవని ఇప్పుడు కన్హ శాంతి మనం ఏర్పాటు అయ్యాక అందమైన సుందరీ కరణ పనులు పచ్చని చెట్లు పర్యావరణ ఎంతో గొప్పగా సంసిద్ధం చేశారని వారు కొనియాడారు. కన్హ వ్యవస్థాపకులు దాజీ ఇంత గొప్ప కార్యక్రమాలను ప్రపంచానికి పరిచయం చేస్తూ ముందుకు సాగుతూ ఉండడం అభినందనీయమని కొనియాడారు.మొదటి నుండి ఈ ఆశ్రమానికి తన వంతు సహకారం లభిస్తుందని తెలిపారు.




## నికార్సైన తెలంగాణవాది కొండా లక్ష్మణ్ బాపూజీ...

**తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర నేత మిట్టకోల సతీష్ కుమార్..**



ప్రజావినికిడి,(సూర్యాపేట): సెప్టెంబర్ 22: తెలంగాణ స్వరాష్ట్రం కోసం పరితపించిన తెలంగాణ వాది ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు కొండా లక్ష్మణ్ బాపూజీ అని సూర్యాపేట మార్కండేయ పద్మశాలి సంఘం, తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర నాయకులు మిట్టకోల సతీష్ కుమార్ అన్నారు. రాష్ట్రంలో పద్మశాలీలకు తెలంగాణ ప్రభుత్వం ఇస్తున్న గౌరవానికి ఇది నిదర్శనమని అన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా సూర్యాపేట మార్కండేయ అధ్యక్షులు అలాగే తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర నాయకులు మిట్టకోల సతీష్ కుమార్ ఘనంగా నివాళులర్పించారు. తెలంగాణను కొండా లక్ష్మణ్ బాపూజీ సాధించడం కోసం తన జీవితాన్నే పణంగా పెట్టారని,ఎన్నో పదవులను స్వచ్ఛందంగా వదులుకున్నారని అన్నారు.2 వేల సంవత్సరంలో కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర సమితి ఆవిర్భావ తొలి సదస్సును కొండా లక్ష్మణ్ బాపూజీ నివాసం జలదృశంలోనే పెట్టిన విషయాన్ని సతీష్ కుమార్ గుర్తు చేశారు. అంతేకాకుండా తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కామర్తపు మురళి కృషితో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల ప్రారంభించిన ఐఐటిహెచ్ కు కొండా లక్ష్మణ్ బాపూజీ పేరుతోనే ప్రారంభించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు.ప్రత్యేక తెలంగాణ కోసం కొండా లక్ష్మణ్ బాపూజీకి మనం ఎంత చేసినా తక్కువే అని సతీష్ కుమార్ అన్నారు. నికార్సైన తెలంగాణ వాది కొండా లక్ష్మణ్ బాపూజీ గతంలో చట్టసభలలో పలుమార్లు ప్రాతినిధ్యం వహించి, ఆ పదవులను తృణప్రాయంగా వదిలేసిన విషయాన్ని మనం ఒకసారి గుర్తు చేసుకోవాలని అన్నారు.బీసీలకు చెందిన నాయకులను ఒక కులానికో,ఉప కులానికో పరిమితం చేయడం సబబు కాదని కొండా లక్ష్మణ్ బాపూజీ అందరివాడని మిట్టకోల సతీష్ కుమార్ ఈ సందర్భంగా కొనియాడారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613

# రాజీవ్ గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో అక్టోబరు 12న రాజీవ్ గాంధీ విగ్రహా ఆవిష్కరణ...

**హాజరుకానున్న ప్రియాంక ...**

**ఉప్పల్ స్టేడియంలో ఏర్పాట్లను పరిశీలించిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి విశ్వనాధన్,మాజీ రాజ్యసభ సభ్యుడు వి.హనుమంతరావు...**





**ప్రజావినికిడి,(ఉప్పల్ ):సెప్టెంబర్ 22:** దేశంలో రాజీవ్ గాంధీ సంస్కరణలే అమలవుతున్నాయని వి.హనుమంతరావు అన్నారు. హైదరాబాద్ ఉప్పల్ లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో అక్టోబరు 12న మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహా ఆవిష్కరణ చేయనున్నట్లు మాజీ పీసీసీ అధ్యక్షుడు వి.హనుమంతరావు, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కాంచీపురం ఎంపీ విశ్వనాథన్ పేర్కొన్నారు.మేరకు స్టేడియం ఆవరణలో జరుగుతున్న ఏర్పాట్లు ఆయన పరిశీలించారు. ఆవిష్కరణ కార్యక్రమానికి పార్టీ నాయకురాలు ప్రియాంకగాంధీ హాజరవుతారని తెలిపారు.ప్రియాంక గాంధీని హాజరయ్యావిధంగా చూడాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కోరినట్లు హనుమంతరావు తెలిపారు.ఉప్పల్ లో అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం ఏర్పాటు విషయంలో కాంగ్రెస్ పాత్ర ఎంతో ఉందని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఉప్పల్ కాంగ్రెస్ ఇన్చార్జి మందమల్ల పరమేశ్వర్ రెడ్డి,మేడ్చల్ కాంగ్రెస్ ఇన్చార్జి సింగిరెడ్డి,హరి వర్ధన్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు శంభుల శ్రీకాంత్ గౌడ్,జగదీష్, ఆది అవినాష,అక్సర్ యూసుఫ్, హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ సభ్యులు దేవరాజ్, శ్రీనివాస్,బసవరాజు, సురేందర్ రామకృష్ణ అరుణ్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# హస్తినపురంలో రైమాండ్ ఎస్‌జిఎం టెక్స్‌టైల్స్ క్లబ్ ఘనంగా ప్రారంభం..




**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):** హస్తినపురం డివిజన్‌లోని ఓంకార్ నగర్ సాగర్ రోడ్డు హైవే పై ఘనంగా రైమాండ్ ఎస్‌జిఎం టెక్స్‌టైల్స్ క్లబ్‌ను ఘనంగా ప్రారంభించారు.ఈ ప్రారంభోత్సవానికి ప్రొటన్ స్పీకర్, దేవరకొండ ఎమ్మెల్యే ప్రొటోస్ నేనావత్ బాలునాయక్, రంగారెడ్డి జిల్లా డిసిసి ప్రెసిడెంట్ చల్లా నర్సింహారెడ్డి,ముఖ్య అతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి రిబ్బన్ కట్ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ,నేటి యువత స్వయం శక్తితో రావాలని సొంత వ్యాపారం ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమని నిర్వాహకులను అభినందించారు. అనంతరం రైమాండ్ ఎస్‌జిఎం టెక్స్‌టైల్స్ క్లబ్ నిర్వాహకులు మాట్లాడుతూ,హస్తినాపురం ప్రాంతంలో ప్రారంభించినందుకు చాలా సంతోషంగా ఉందని,మా దగ్గర అన్ని బాండ్ రకాల సెంబంధించిన లెనిన్ క్లాత్‌లు అందుబాటులో ఉన్నాయని,అదే విధంగా టైలరింగ్ కూడా అందుబాటులో ఉందని ,నూతన ప్రారంభోత్సవం ఆఫర్‌గా 999 కి 3షర్ట్ పీసెస్ ,99 9 కి3 పాయింట్ పీసెస్, 2499కి 3వైట్ లెనిన్ షర్ట్ పీసెస్ ,999 కి రైమాండ్,అరవింద్ 2 షర్ట్ పీసెస్, 999 కి రైమాండ్,అరవింద్ 2పాయింట్ పీసెస్, 999కి ప్యూర్ లెనిన్ ప్లస్, ప్రింట్ షర్ట్ పీస్ ఆఫర్‌లో ఉన్నాయిని, అన్ని కంపెనీల సంబంధించిన బ్రాండెడ్ షూటింగ్, షర్టింగ్స్ అందుబాటులో ఉన్నాయని అన్నారు.




# హయత్ నగర్ లో స్విస్ క్యాస్టల్ బేకర్స్ అండ్ కేక్స్ ఘనంగా ప్రారంభం

ప్రజావినికిడి,(హయత్ నగర్): హయత్‌నగర్ కుంట్లూరు వెళ్లే దారిలో నయారా పెట్రోల్ బంక్ ఎదురుగా స్విస్ క్యాస్టల్ బేకర్స్ అండ్ కేక్స్ ఘనంగా ప్రారంభించారు.ఈ ప్రారంభోత్సవానికి నిర్వాహకులు వారి కుటుంబ సభ్యులతో జ్యోతి ప్రజ్వలన చేసి రిబ్బన్ కట్ చేశారు. అనంతరం నిర్వాహకులు సాగర్ మాట్లాడుతూ,మా దగ్గర బర్త్డే కేక్,బర్గర్, బ్రెడ్,కూల్ డ్రిరక్స్ బేకరీ ఐటమ్స్, అదేవిధంగా ఫంక్షన్ ఆర్డర్లకు కేకులు,కస్టమైజడ్ కేకులు తయారు చేసి ఇస్తామని నిర్వాహకులు సాగర్ తెలిపారు.



# విజయవంతంగా ముగిసిన వినాయక చవితి ఉత్సవాలు...

## హర్షం వెలిబుచ్చిన విగ్రహా దాత జుజ్జువరపు రవి..



ప్రజావినికిడి,(ఫిల్మ్ నగర్ ):సెప్టెంబర్ 22, ఫిలింనగర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఫిలింనగర్ చౌరస్తాలో ఏర్పాటుచేసిన వినాయక నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ముగిశాయి.వేలాది మంది భక్తులు వినాయకుని దర్శనం చేసుకొని తరించారు. ఈ వేడుకలలో ఖైరతాబాద్ ఎమ్మెల్యే మాజీ మంత్రి దానం నాగేందర్ తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తదితర ప్రముఖులు కూడా విచ్చేసి వినాయకుని ఆశీస్సులు తీసుకోవడం విశేషం. ఇదిలా ఉండగా వినాయక నవరత్న నవరాత్రుల సందర్భంగా ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారి జుజ్జువరపు రవి వినాయకున్ని మూడు లక్షల రూపాయల వ్యయంతో ప్రత్యేకంగా రూపొందించి సుదూర ప్రాంతం నుంచి తీసుకురావడం జరిగింది. చూడముచ్చటగా ఉన్న వినాయకుని భక్తులు పదేపదే దర్శనము చేసుకొని తరించారు. ఈ వినాయకుని తొమ్మిది రోజులపాటు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి తొమ్మిదవ రోజు ఘనంగా నిమజ్జనం చేశారు. ఇది ఇలా ఉండగా విగ్రహ దాత జుజ్జువరపు రవి ధ్వని న్యూస్ తో మాట్లాడుతూ వినాయక నవరాత్రి ఉత్సవాలు వినాయకుని ఆశీస్సులతో, ప్రశాంతంగా ఆహ్లాదకరమైన వాతావరణంలో వేలాది మంది భక్తులు వినాయకుని దర్శించుకోవడం గర్వకారణం అన్నారు. వినాయకుని నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా భక్తులకు ఎలాంటి లోటుపాట్లు రాకుండా ఘనంగా పూజలను నిర్వహించామని వివరించారు.ఫిల్మ్ నగర్ యూత్ అసోసియేషన్ వినాయక నవరాత్రి ఉత్సవాలు విజయవంతంగా జరిగేందుకు కృషి చేశారని ఈ సందర్భంగా జుజ్జువరపు రవి అభినందించారు. భవిష్యత్తులో వినాయక నవరాత్రుల ఉత్సవాలను అంగరంగ వైభవంగా, అంతకు మించి అనేలా నిర్వహిస్తామని ఈ సందర్భంగా ఆయన వివరించారు. వినాయక నవరాత్రి ఉత్సవాలు విజయవంతం కావడంలో సహకరించిన దాతలకు ఫిల్మ్ నగర్ యూత్ అసోసియేషన్ సభ్యులు శ్యామ్,రవి నాయక్,శ్రీనివాస్ నాయుడు, వంశీ తదితర సభ్యులందరికీ మరియు కార్యవర్గానికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. వినాయకుని ఆశీస్సులు అందరి మీద ఉండాలని భగవంతుని వేడుకున్నట్లు ఈ సందర్భంగా జుజ్జువరపు రవి పేర్కొన్నారు.

# మద్యంపై యుద్ధం ప్రకటించిన గ్రామస్తుడు..

**కిషన్ నగర్ లో బెల్ట్ షాపులకు చెక్ పెట్టడమే లక్ష్యంగా నిరసన..**

ప్రజావినికిడి,(షాద్ నగర్):
కిషన్ నగర్ గ్రామంలో బెల్ట్ షాపుల ద్వారా విచ్చలవిడిగా మద్యం విక్రయాలు జరుగుతున్నాయని వాటిని అరికట్టేందుకు తన వంతుగా గ్రామస్థులను చైతన్య పరిచి మద్యానికి చెక్ పెట్టేందుకు కిషన్ నగర్ గ్రామంలో బెల్ట్ షాపులు బంద్ చేయాలని గ్రామస్థులకు మనవి చేస్తూ టెంట్ వేసుకొని మద్యం పై యుద్ధాన్ని ప్రకటిస్తూ నిరసన కార్యక్రమాన్ని చేపట్టాడు గ్రామస్థుడు. చూడాలి మరి బెల్ట్ షాప్ మద్యం సీన్ ఎలాంటి టర్న్ తీసుకుంటుందో వేచి చూడాలి.



# కష్ట పడ్డోళ్లకే పదవులు



హైదరాబాద్: రాష్ట్రంలో ప్రతి ఒక్కరికీ ఫ్యామిలీ హెల్త్ ప్రొఫైల్ డిజిటల్ కార్డులు ఇవ్వబోతున్నట్టు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. అలాగే రాష్ట్రంలో ఇ క నుంచి ఎక్కడినుంచైనా రేషన్ తీసుకునే అవకాశం కల్పిస్తామన్నారు. మాదాపూర్‌లో ఆదివారం సాయంత్రం ట్రైడెంట్ హొటల్లో జరిగిన కాంగ్రెస్ శాసనసభా పక్షం సమావేశాన్ని ఉద్దేశించి సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం 27 రోజులలో రూ.18వేల కోట్ల రుణమాఫీ చేయలేదని సిఎం రేవంత్‌రెడ్డి గుర్తు చేశారు. రైతును రుణ విముక్తి చేయడమే తమ ప్రభుత్వ లక్షమన్నారు. అయితే అధికారం కోల్పోయిన అసహనంతో ప్రతిపక్షం ప్రభుత్వం దుష్ప్రచారం చేస్తోందని సిఎం రేవంత్‌రెడ్డి దుయ్యబట్టారు. బీసీ కులగణన చేయాలన్నది రాహుల్‌గాంధీ బలమైన ఆలోచన అని ఆయన ఆలోచన మేరకే బీసీ కమిషన్ చైర్మన్, సభ్యులను నియమించామన్నారు. బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలంటే కచ్చితంగా జనాభా సేకరణ చేయాల్సిందేనని రేవంత్‌రెడ్డి అన్నారు. ఎస్సీ వర్గీకరణ అమలుపై మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నాయకత్వంలో మంత్రివర్గ ఉపసంఘాన్ని నియమించామన్నారు. సుప్రీంకోర్టు తీర్పును అధ్యయనం చేసి ఈ కమిటీ ప్రభుత్వానికి నివేదిక ఇస్తుందన్నారు. పీసీసీ అధ్యక్షుడిగా తన ఆధ్వర్యంలో అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సా ధించి అధికారంలోకి వచ్చామని అన్నారు.లోక్‌సభ ఎన్నికల్లో కూడా మంచి ఫలితాలు సాధించామని అన్నారు. గడిచిన 9 నెలల్లో ఒక్కరోజు కూడా సెలవు తీసుకోకుండా పని చేస్తున్నానని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఇక నుంచి ఇంచార్జ్ మంత్రులు వారానికి రెండు రోజులు జిల్లాల్లో పర్యటించాలని సీఎం ఆదేశించారు. ప్రభుత్వ కార్యక్రమాలను పార్టీ నాయకత్వం ప్రజల్లోకి తీసుకెళ్లాలని సీఎం పిలుపునిచ్చారు. పార్టీ, ప్రభుత్వం సమన్వయంతో ముందుకెళ్లానని అన్నారు. ప్రజల్లో ఉన్న వారికే డీసీసీ అధ్యక్ష పదవులు ఇవ్వాలని పీసీసీ అధ్యక్షునికి సూచిస్తున్నట్టు పేర్కొన్నారు. పార్టీ అనుబంధ విభాగాలలో పని చేస్తున్నవారికే నామినేటెడ్ పదవులు ఇచ్చామన్నారు. పార్టీ కష్ట కాలంలో ఉన్నప్పుడు కష్టపడి పని చేసిన వారికే పదవులు ఇవ్వడం జరిగిందన్నారు. కష్టపడి పని చేసే వారికి భవిష్యత్‌లో కూడా అవకాశాలు కల్పిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు. పీసీసీ అధ్యక్షునిగా మహేశ్‌కుమార్‌గౌడ్‌ను నియమపించడం పట్ల పార్టీ అగ్రనేతలు మల్లికార్జున్ ఖర్గే, సోనియాగాంధీ, రాహుల్ గాంధీకి ధన్యవాదాలు తెలుపుతూ సీఎల్పీ ఏకగ్రీవంగా తీర్మానం చేసింది. ఈ సందర్భంగా మహేష్‌కుమార్‌గౌడ్‌ను ఎమ్మెల్యేలు సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర ఇంచార్జ్ దీపాదాస్ మున్షీ, ఏఐసీసీ కార్యదర్శులు విష్ణుదాసు, విశ్వనాథ్‌తో పాటు పార్టీ లోక్‌సభ, రాజ్యసభ ఎంపీలు, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్యేలు హాజరయ్యారు.

# చిరంజీవిని అభినందించిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



ప్రజావినికిడి,(హైదరాబాద్):
తన నటనతో రెండు తెలుగు రాష్ట్రాల్లోనేకాక.. ప్రపంచవ్యాప్తంగా ఎందరో అభిమానులను సొంతం చేసుకున్న కొణిదెల చిరంజీవి ఈ రోజు "గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్" లో చోటు దక్కించుకోవడం గర్వకారణం అన్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి,156 చిత్రాలు,537 పాటలు,24 వేల స్టెప్పులతో తెలుగు ప్రేక్షకులను విశేషంగా అలరించినందుకు.. చిరంజీవి గారికి అరుదైన గౌరవం దక్కిందని ఆయన అభినందించారు. స్వయంకృషితో అత్యున్నత శిఖరాలను చేరుకున్న చిరంజీవిని యువత ఆదర్శంగా తీసుకొవాలని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.






# అయ్యో సమంతకి మరో టెన్షన్..

## ప్రియాంక టఫ్ టాస్క్ ఇచ్చారా.?

గాయాలు తగలకుండా నేను యాక్షన్ పార్ట్ కంప్లీట్ చేయలేనా? అని ఓపెన్‌గా చెప్పిన సమంత.. స్ట్రెస్ గురించి కూడా మాట్లాడబోతున్నారా? ఆమెకు అంతలా ఒత్తిడి పెంచే విషయాలు ఏం జరుగుతున్నాయని అనుకుంటున్నారా.?సామ్ స్ట్రెస్‌కీ, ప్రియాంక చోప్రా చేష్టలకు లింకేంటి.? నేను యాక్టివ్ అయిపోయాను.. ఇంక చూడండి నా డాఖా అంటూ హింట్ ఇచ్చారు నటి సమంత.దానికి తగ్గట్టే షూటింగుల జోరు పెంచారు. ఆ మధ్య యాక్షన్ సీక్వెన్స్ చేస్తున్నప్పుడు కాస్త గాయం తగలడంతో కొంచెం రెస్ట్ తీసుకున్నారుఆమె నటించిన సిటాడెల్ రిలీజ్ కోసం జనాలు కూడా ఇష్టంగానే వెయిట్ చేస్తున్నారు. సిటాడెల్‌ని జనాలు ఎలా రిజీవ్ చేసుకుంటారోననే టెన్షన్ కన్నా..ప్రియాంక చోప్రా ఇటీవల అనౌన్స్ చేసిన విషయం సమంతను ఎక్కువ కంగారు పెడుతోంది. ఆల్రెడీ ప్రియాంక సిటాడెల్‌కి మంచి రెస్పాన్స్ వచ్చింది. అందుకే దాని నెక్ట్స్ సీజన్‌కి గ్రీన్ సిగ్నల్ ఇచ్చేశారు ప్రియాంక.సమంత నటించిన సిటాడెల్‌ని ప్రేక్షకులు ఆదరించాలి. ఆ వెంటనే నెక్ట్స్ సీజన్‌కి సైన్ చేయాలి.. తన సినిమాలు, తన ప్రాజెక్టులను కంప్లీట్ చేస్తూనే ఎప్పటికప్పుడు..ప్రియాంక చోప్రా ఇస్తున్న టాస్కులను కూడా సక్సెస్‌ఫుల్‌గా కంప్లీట్ చేయాల్సిన కంపల్సరీ సిట్యువేషన్‌లో కనిపిస్తున్నారు సామ్.. ఇంతకీ ప్రియాంక స్పీడ్ సామ్‌లో టెన్షన్ పెంచుతున్నట్టా.? లేనట్టా.? ఇదో ఇంట్రస్టింగ్ టాపిక్.



# కథ విన్న తర్వాత నిద్రపోలేకపోయా..

## అమరన్‌పై శివకార్తికేయన్

కోలీవుడ్ స్టార్ యాక్టర్ శివకార్తికేయన్ కాంపౌండ్ నుంచి వస్తోన్న మోస్ట్ ఎవెయిటెడ్ ప్రాజెక్ట్ SK 21. రాజ్‌కుమార్ పెరియసామి దర్శకత్వంలో వస్తోన్న ఈ చిత్రం అమరన్ టైటిల్‌తో ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. కోలీవుడ్ స్టార్ యాక్టర్ శివకార్తికేయన్ కాంపౌండ్ నుంచి వస్తోన్న మోస్ట్ ఎవెయిటెడ్ ప్రాజెక్ట్ 21. రాజ్‌కుమార్ పెరియసామి దర్శకత్వంలో వస్తోన్న ఈ చిత్రం అమరన్ టైటిల్‌తో ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ మూవీలో సాయిపల్లవి ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తోంది. విశ్వరూపం ఫేం రాహుల్ బోస్ విలన్‌గా నటిస్తున్నాడు.అమరన్ అక్టోబర్ 31న దీపావళి కానుకగా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ప్రమోషన్స్‌లో భాగంగా జరిగిన ఓ ఈవెంట్‌లో శివకార్తికేయన్ మాట్లాడుతూ.. తాను అమరన్ కథ విన్న తర్వాత నిద్రపోలేకపోయానని.. అప్పుడే భారతీయ ఆర్మీ మేజర్ ముకుంద్ వరదరాజన్ కథను అందరికీ చెప్పాలని నిర్ణయించుకున్నానని చెప్పాడు. మిలటరీ బ్యాక్‌డ్రాప్‌లో వస్తోన్న ఈ చిత్రంలో శివకార్తికేయన్ మేజర్ ముకుంద్ వరదరాజన్ పాత్రలో నటిస్తున్నాడు. సరిహద్దులో జరిగిన ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయి అశోక చక్ర అవార్డు పొందారు మేజర్ ముకుంద్ వరదరాజన్. ఈ చిత్రాన్ని రాజ్ కమల్ ఫిలిమ్స్ ఇంటర్నేషనల్, సోనీ పిక్చర్స్ ఫిలిమ్స్ ఇండియా సంయుక్తంగా తెరకెక్కిస్తున్నాయి. ప్రమోషన్స్‌లో సాయిపల్లవి సంప్రదాయ చీరకట్టులో మెరిసింది. నిర్మాత కమల్ హాసన్ కూడా మూవీ లవర్స్‌తో చిట్ చాట్ చేశాడు. ఇప్పటికే స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా అమర జవాన్ల సేవలను స్మరించుకుంటూ అమరన్ మేకింగ్ వీడియోను షేర్ చేశారు మేకర్స్.



# ఆ సమయంలో అనరాని మాటలన్నారు..

## పాపం ఏడ్చేసిన పూర్ణ.!

పోస్ట్ డెలివరీ మహిళల శరీరాకృతి ఎలా ఉంటుంది.? పూర్వంలా ఉండటం సాధ్యమేనా.? పర్ఫెక్ట్ వర్కవుట్లు చేసి, కొన్నాళ్లకు పాత షేప్‌లోకి వచ్చేసేవారు ఉంటారేమో.. నేను రాలేకపోయాను. ఆ సమయంలో నన్ను అనరాని మాటలన్నారు.వాళ్లంటున్నది నన్ను కాదు.. ఓ తల్లిని అనే భావనే నన్ను ముందుకు నడిపింది అని గుర్తుచేసుకుంటున్నారు పూర్ణ. రీసెంట్ టైమ్స్ లో కుర్చీ మడతపెట్టి సాంగ్ ఎంత పెద్ద హిట్ అయిందో స్పెషల్‌గా మెన్షన్ చేయాల్సిన పనిలేదు.దాసు బావా.. అంటూ స్క్రీన్ మీద పూర్ణ వేసిన స్టెప్పులకు ఫిదా అయిపోయారు ఘట్టమనేని ఫ్యాన్స్.. అంతలా మెప్పించిన పూర్ణ, అంతకు ముందు తెలుగులో చేసింది తక్కువ సినిమాలే అయినా.. బాగానే గుర్తుండిపోయారు.మహేష్ సినిమాలో పూర్ణ స్పెషల్ సాంగ్ చేయడం ఇదేం తొలిసారి కాదు. అంతకు ముందు కొరటాల సినిమాలోనూ రాములోరు వచ్చినారురో సాంగ్‌లో స్పెషల్‌గా స్టెప్పులేశారు ఈ బ్యూటీ. మహేష్ పోస్టర్లు చూస్తూ.. వావ్ ఏం హీరో అనుకున్న తనకు అలాంటి అవకాశం వస్తుందని కల్లో కూడా ఊహించలేదంటారు పూర్ణ.మహేష్ సినిమా వల్ల తన కెరీర్‌కి కూడా చాలా ప్లస్ అయిందన్నది పూర్ణ చాలా సందర్భాల్లో చెప్పిన మాట. కుర్చీ మడతపెట్టి అవకాశం వచ్చినప్పుడు తన శరీరాకృతిని గుర్తుచేసుకుని, ఫ్యాన్స్ ఒప్పుకుంటారా అని కూడా మదనపడ్డారట.దానికి తగ్గట్టే తన పిక్స్ రిలీజ్ అయినప్పుడు విపరీతంగా ట్రోల్స్ ఎదురయ్యాయని గుర్తుచేసుకున్నారు. ఓ బిడ్డకు జన్మిచ్చాక ఇలాంటి వాటికి కుంగిపోకూడదని సర్దిచెప్పుకున్నారట పూర్ణ.అయినా, ఆ పాట రిలీజ్ అయ్యాక ఆ స్టెప్పులను అందరూ రీక్రియేట్ చేసి మెచ్చుకుంటుంటే, అంతకు ముందు విన్న విమర్శలు అసలు గుర్తుకురాలేదంటున్నారు ఈ కేరళ లేడీ.

# కుర్చీ మడతపెట్టి' సాంగ్‌కు డ్యాన్స్ చేసిన మృణాల్ ఠాకూర్..

టాలీవుడ్ స్టార్ హీరో మహేశ్‌బాబు , మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబోలో వచ్చిన సూపర్ హిట్ చిత్రం గుంటూరు కారం ఈ సినిమాలోని 'కుర్చీ మడతపెట్టి' పాట ఎంత ఫేమస్ అయిందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. మహేశ్‌బాబు, శ్రీలీల ఊరమాస్ స్టెప్పులతో థియేటర్లలో మోత మొగించింది ఈ పాట. ఇప్పటికే ఈ పాటకు కోలీవుడ్‌తో పాటు మాలీవుడ్ సెలబ్రిటీలు స్టెప్పులు వేసిన విషయం తెలిసిందే. తాజాగా ఈ పాటకు టాలీవుడ్ భామ సీతారామం బ్యూటీ మృణాల్ ఠాకూర్ డ్యాన్స్ చేసింది.రీసెంట్‌గా ఓ వేడుకకు ముఖ్య అతిథిగా హాజరైన మృణాల్ ఠాకూర్ 'కుర్చీ మడతపెట్టి' సాంగ్‌కు స్టెప్పులేసింది. కాగా ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. సినిమాల విషయానికి వస్తే.. ప్రభాస్ కల్కి సినిమాలో గెస్ట్ రోల్‌లో కనిపించిన ఈ భామ ప్రస్తుతం వరుసగా బాలీవుడ్ సినిమాలు చేస్తుంది. పూజా మేరీ జాన్, హై జవానీ తో ఇష్క్ హోనా హై, సన్ ఆఫ్ సర్దార్ 2 సినిమాలతో పాటు తుమ్ హి హో సినిమాలతో ఈ భామ బిజీగా గడుపుతుంది.



Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613